ఆర్టీసీ ప్రయాణికులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక డిపో పరిధిలో గల నర్సీపట్నం రూట్‌లో ప్రయాణం చేసే ప్రయాణికులకు ఆర్టీసీ సంస్థ నుండి ప్రోత్సాహకాలు అందించినట్లు డిపో మేనేజర్ ఎస్. బాపిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గత 15 రోజుల క్రితం ఏలేశ్వరం నర్సీపట్నం ప్రయాణించే బస్సుల్లో గిఫ్ట్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. దీంతో శుక్రవారం బాక్సులు ఓపెన్ చేసి అందులో వేసిన టిక్కెట్ల నుండి లాటరీ తీయగా జెడ్డంగి, లాగరాయి గ్రామాలకు చెందిన దుర్గారావు, బంగారు శెట్టిలకు స్థానిక డిపో ఆవరణలో మేనేజర్ చేతుల మీదుగా ధన్వంతరి క్లినిక్ యాజమాన్యం ఏర్పాటు చేసిన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ట్రాఫిక్ నియంత్రణ అధికారి కె. త్రిమూర్తులు, ధన్వంతరి వైద్యులు ఖాసిమ్, సిబ్బంది ఉన్నారు.

అవినీతి వద్దు - నిజాయితీ ముద్దు

ఆకట్టుకున్న పవర్ గ్రిడ్ వాకథాన్ ర్యాలీ

విశాలాంధ్ర - గండేపల్లి : అవినీతికి వ్యతిరేకంగా నిర్వహించిన పవర్ గ్రిడ్ వాకథాన్ ర్యాలీ పలువురిని ఆకట్టు కునేలా సాగింది. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2022లో భాగంగా, సూరంపాలెంలో ఉన్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు, శుక్రవారం, 765 కేవి సబ్ స్టేషన్ నుండి, రామేశంపేట కూడలి వరకు, అవినీతికి వ్యతిరేకంగా వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. వారు "అవినీతితో పోరాడుదాం-దేశాన్ని రక్షిద్దాం " "అవినీతి వద్దు-నిజాయితీ ముద్దు" "చేయి చేయి కలుపుదాం-అవినీతిని తరిమివేద్దాం" అంటూ చేసిన నినాదాలు పలువురిని ఆకట్టుకోవడమే కాకుండా, ఆలోచింపజేసేలా సాగాయి. ఈ సందర్భంగా అక్కడ గుమిగూడిన విద్యార్థులు, గ్రామ ప్రజలతో, డిజిఎమ్ ఎస్ఎస్ఆర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ మేనేజర్లు కుమార్, ప్రకాష్, మేనేజర్లు చెన్నకేశవ, వీరేంద్ర, డిప్యూటీ మేనేజరు కోటేశ్వరరావు, పలువురు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు ఇతర కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంఎన్ఆర్ విద్యార్థులు

విశాలాంధ్ర - అనపర్తి : అండర్-14, 17, 19 విభాగాలకు ఇటీవల అనపర్తి, బిక్కవోలు, మండపేటలో జరిగిన రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు స్థానిక ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు శుక్రవారం ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ పోటీకి కె సత్య వీర సూర్య ప్రకాష్, షేక్ ఉస్మాన్, కె. హేమంత్ కుమార్, వాలీబాల్ పోటీకి షేక్ ఉస్మాన్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సతీష్ రెడ్డి చెప్పారు. ఎంపికైన విద్యార్థులను ఎంఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి, పిఈటి జి. శివారెడ్డి, బి. ప్రసాద్ అభినందించారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ లాబ్‌ను స్థానిక ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బులు ప్రారంభించారు. ఈ లాబ్‌లో సర్వీస్ రోబోట్, త్రీడీ ప్రింటర్, టెలిస్కోప్, మైక్రో బయోలాజికల్ స్కోప్ వంటి పరికరాలు వున్నాయి. అనంతరం పాఠసాల మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ సలా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అటల్ ట్రైనింగ్ సర్టిఫికేట్లను స్థానిక ప్రజాప్ర తినిధులు చేతులు మీదుగా అందచేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు అబ్బు కొనియాడారు. వైస్ ప్రెసిడెంట్ యర్రా వీరన్న బాబు, తిరునాతి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శ్రీనివాస్, శంకా బత్తుల స్వామి కాపు, పాలంకి కిషోర్, వంగా నల్ల శ్రీను, ప్రగడ అర్జునరావు, హెచ్ఎం. రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ దొంగతనం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : బైక్ దొంగతనం కేసు నమోదైంది. ఎస్సై కె.వి.రమణ తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపూడి మార్కెట్ లో షాప్ ముందు ఉంచిన మోటార్ బైక్‌ను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని తాళ్లపూడి గ్రామానికి చెందిన సొలస ఉమా అనే వ్యక్తి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇటీవల మోటార్ బైక్‌ల దొంగతనాలు జరిగిన సంఘటనలు ఎక్కువగానే వెలుగు చూస్తున్నాయి. తమ నిఘా పెంచామని ఎస్సై రమణ తెలిపారు.

ఉచిత వైద్యం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ప్రక్కిలంక సర్పంచ్ యాళ్ళ స్వప్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాళ్లపూడి డాక్టర్ రమణ నాయక్ వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు 14 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నెలలో 2 సార్లు నిర్వహిస్తామన్నారు. కొవ్వూరు వైసీపీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు యళ్ల బాబురావు వైద్య సిబ్బందికి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దగ్గు చంద్ర శేఖర్ వైద్య సిబ్బంది, ఎ ఎన్ ఎం, ఆశా జ్యోతి, వైసీపీ నాయకులు ఖండివల్లి రామచంద్ర, గ్రామవార్డు సభ్యులు పోసియ్య , వలంటీర్లు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం:326/2014 ఇన్ ఎ.యస్. నెం:272/2004

బిట్వీన్:

బృందావనం లక్ష్మణాచార్యసూరి - పిటీషనరు/అప్పిలెంట్

మరియు

బృందావనం శ్రీకృష్ణమాచార్యులు వగైరాలు - రెస్పాండెంట్లు

టు,

R-28: బృందావనం వైజయంతి, భర్త.సూర్య భాస్కర్, అర్చక, శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయము, తెలికచెర్ల (గ్రామము.పోస్టు), ప్రతిపాడు మండలం, తూర్పుగోదావరి జిల్లా.

R-29: తమిరిస వసుంధర, భర్త.గోపి కృష్ణ, నివాసము:C/o. నాట్కో పార్మా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, కొత్తూరు (గ్రామము & మండలము) మహబూబ్ నగర్ జిల్లా. పై నెంబరు ఐ.ఎ.లో రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు వంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపంచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 20-12-2022న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

వాయిదా తేది:20-12-2022

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

చింతలపాటి వెంకట్రామయ్య,

పిటీషనరు/అప్పీలెంట్ తరపు అడ్వకేట్,

2/10 బ్రాడీపేట, గుంటూరు,

సెల్: 9701444860

చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-చాగల్లు : చాగల్లు మండలం లో కార్తీక వనభోజనాల కార్యక్రమాలు నిర్వహించేవారు చట్ట వ్యతిరేక చర్యలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శుక్రవారం చాగల్లు ఎస్సై సిహెచ్ వి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. హిజ్రాల డాన్సులు , మహిళలతో అసభ్యకరమైన నృత్యాలు, జూదం ఆడటం వంటి చట్టవ్యతిరేకమైన చర్యలు నిర్వహిస్తే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు.

ధరల అదుపులో పాలకుల విఫలం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వర్కర్స్ కూలి రేట్లు పెంచాలని రాజమహేంద్రవరం క్రూసిబుల్ వర్కర్స్ యూనియన్ యూనియన్ అధ్యక్షులు నల్లా రామారావు డిమాండ్ చేశారు. స్థానిక అంబళ్ళ సూర్యారావు భవన్లో జరిగిన యూనియన్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సందర్భంగా నల్లా మాట్లాడుతూ బియ్యం, నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చాలీచాలని కూలిరేట్లతో కార్మికులు జీవన కొనసాగించడం మారిందని వివరించారు. తక్షణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలను అదుపు చేసి సామాన్యులను ఆదుకోవాలని కోరారు. నిత్యవసర వస్తువులైన వంట నూనె, పప్పు ధాన్యాలు ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నందున సాధారణ కార్మికులు బ్రతుకులు దుర్భరంగా సాగుతున్నాయని తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు ధరల పెరుగుదలకు అనుగుణంగా కూల్ రేట్లు పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. యాజమాన్యాలు కూడా వర్కర్స్‌కు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి రెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బర్రె సూరిబాబు, సేపీని వాసు, ఏలూరు బుజ్జి, బొడ్డు గోవిందం తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర పెంపునకు సీఎంకి వినతి పత్రం

విశాలాంధ్ర - అనపర్తి : ఆయిల్ పామ్ గెలల సేకరణ కనీస మద్దతు ధర రూ.20 వేలు, క్రూడ్ పామాయిల్ దిగుమతి పై సుంకాన్ని విధించేలా చర్యలకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షులు సత్తి రామారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డితో కలిసి రాష్ట్ర ఆయిల్ పామ్ రైతులు కనీస మద్దతు ధర విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. తమ సమస్యలను పూర్తిగా ఆలకించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సత్తి రామా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతు నాయకులు ఆర్‌వివి సత్యనారాయణ చౌదరి తదితరులున్నారు.

ఎన్జీటీ ఆదేశాల అమలుకు సహకరించండి

విశాలాంధ్ర - కాకినాడ : నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఉత్పత్తి అయ్యే ప్రాంతాల్లోనే తడి-పొడి చెత్తను వేరు చేయాల్సి ఉంటుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కే రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కాకినాడ పదో డివిజన్ దుమ్ములపేట ప్రాంతంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్త సేకరణ, ఇంటింటికి చెత్త సేకరణ, డ్రైనేజీలలో మురికి నీటిపారుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లల్లోని చెత్తను వేరు చేసి మాత్రమే పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది కూడా ఈ విషయంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు.

దాడిశెట్టిని కలిసిన పంచాయతీ అధికారి

విశాలాంధ్ర - తుని : రోడ్లు భవనాల శాఖమంత్రి దాడిశెట్టి రాజాను కాకినాడ జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన విక్టర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. తుని ఎస్ అన్నవరం మంత్రి కార్యాలయంలో కలిసిన విక్టర్ మంత్రితో సమావేశం అయ్యారు. మంత్రిగా సహకారాన్ని అందించాలని రాజాను పంచా యతీ అధికారి విక్టర్ అభ్యర్థించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి అన్నారు. జిల్లా డీఆర్డీఏ పీడి కె రమణి కూడా మంత్రి దాడిశెట్టి రాజాను మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనులపై మాట్లాడారు.

గృహ నిర్మాణాలు త్వరిగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు ద్వారా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలతో పాటు మొదటి దశ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్డీవో ముక్కంటి తెలిపారు. మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అధికార యంత్రాంగంతో భవన నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఆలమూరు ఎర్ర కాలనీ (చిర్ల జగ్గిరెడ్డి కాలనీ)లో గృహ నిర్మాణాలు అత్యంత వేగంగా నిర్మించేందుకు అధికారులు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, డిసెంబర్ నాటికి అన్ని గృహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, తాసిల్దార్ లక్ష్మీపతి, ఎంపీడీవో కే జాన్ లింకన్, గృహ నిర్మాణ శాఖ డిఈ శ్రీనివాస ప్రసాద్, ఏఈ డి శ్రీనివాసు, ఈవోపీఆర్డి రాజ్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పోసమ్మ, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పలు శాఖల జేఈఈ పాల్గొన్నారు.

IDBI BANK

CIN: L65190MH2004GOI148838

ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, డోర్ నెం.5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్డు, హైదరాబాద్-500001, తెలంగాణ. ఫోన్ నెంబర్లు:040-6769 4111/ 6674 6030 www.idbibank.in, Email: sachin.harale@idbi.co.in

ఇ.-వేలం విక్రయానికి సంబంధించి బహిరంగ ప్రకటన

మెసర్స్ ఆదిలక్ష్మి ఎక్స్‌పోర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) విషయంలో స్థిరాస్తుల యొక్క విక్రయం

దిగువ పేర్కొన్న ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడీబీఐ) యొక్క సంతకందారైన అధీకృత అధికారి (ఎఒ) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2022 (ద యాక్ట్)లోని నిబంధనల ప్రకారం మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ద రూల్స్')లోని నిబంధనల ప్రకారం దిగువ పేర్కొన్న స్థిరాస్తులను ఇ-వేలం ద్వారా కొనుగోలుకు సంబంధించి గౌరవప్రదమైన మరియు జెన్యూన్ పార్టీల నుంచి బిడ్స్/ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు.ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఎఒ. ద్వారా సదరు ఆస్తులు 10, జూలై, 2015న తేదీన స్వాధీనం చేసుకోవడం జరిగింది.

స్థిరాస్తుల యొక్క వివరణ	రిజర్వ్ ధర (రూ.లక్షల్లో)	ఇఎండి (రూ.లక్షల్లో)
1) ఇండస్ట్రియల్ స్థలం మరియు భవనం యొక్క డోర్ నెం.4-350,సర్వే నెం.663/1 మరియు 663/2ఎ, దీని యొక్క విస్తీర్ణం ఎ.1.24 సెంట్లు, కామనగరువు గ్రామ పంచాయతీ & గ్రామం, అమలాపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపీ, సదరు ఆస్తులు శ్రీ ముప్పిడి లక్ష్మణరావు స్వార్జితం మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఎల్ వి ప్రసాద్ యొక్క స్థలం, దక్షిణం: పిల్ల కొండయ్య మరియు పరమత కొండయ్య యొక్క స్థలాలు, తూర్పు: సర్వే నెం.663/1లోని స్థలం, పడమర: గండు సుబ్బారావు యొక్క స్థలం.	484.34	48.43
2) రెసిడెన్షియల్ స్థలం మరియు భవనం యొక్క డోర్ నెం.4-233, 4-233/1, 4-233/2 &4-233/3, విస్తీర్ణం 1936చ.గ. ఆర్‌నెం. 1043/2బి,కామనగరువు గ్రామ పంచాయతీ& గ్రామం, అమలాపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపీ, సదరు ఆస్తులు శ్రీ ముప్పిడి లక్ష్మణరావు మరియు శ్రీ ముప్పిడి వేణు స్వార్జితమై ఉన్నవి మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: కె.సుబ్బాయమ యొక్క ఆస్తి, దక్షిణం: ప్రభుత్వ థార్ రోడ్డు, తూర్పు: పంట బోధి, పడమర: దాత మరియు గ్రహీత యొక్క తండ్రికి చెందిన స్థలం.	209.08	20.91

తేది:1,ఆగస్టు, 2022 నాటికి ఐడీబీఐకి బకాయి ఉన్న అప్పు రూ.42,80,15,292.83 (రూపాయలు నలభై రెండు కోట్ల ఎనభై లక్షల పదిహేను వేల రెండు వందల తొంభై రెండు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే) దీనితో పాటు వ్యయాలు, చార్జీలు మరియు భవిష్య వడ్డీని కలుపుకొని 1, ఆగస్టు, 2022 నుంచి తిరిగి చెల్లించాలి మరియు ఒప్పంద వడ్డీ రేటుతో పాటుగా కాంపౌండింగ్ వడ్డీతో పాటుగా లెక్కించి తిరిగి చెల్లించాలి.

బిడ్/టెండర్ డాక్యుమెంట్ యొక్క విక్రయం	పరిశీలన తేది	సీల్డ్ బిడ్ల యొక్క సమర్పణకు చివరి తేది	బిడ్లను తెరిచే తేది	ఇ-వేలం తేదీ మరియు సమయం
5 నవంబర్, 2022 నుండి	5 నవంబర్, 2022 నుంచి 5,డిసెంబర్, 2022 వరకు అన్ని పనిదినాల్లో ఉ.గం. 10-30 నుంచి సా.గం.5-00 వరకు ముందస్తు అభ్యర్థన మేరకు	5 డిసెంబర్, 2022	6 డిసెంబర్, 2022	7 డిసెంబర్, 2022 ఉ.గం.11-00 నుంచి

- ధరావత్తును (ఇఎండి) అకౌంట్ నెంబర్ 0023491501001 4, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఐబికెఎల్0000002, బ్రాంచ్ పేరు: ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, బషీర్‌బాగ్ బ్రాంచ్, హైదరాబాద్ పేరిట చెల్లుబాటు అయ్యే విధంగా ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్ పేరిట మాత్రమే ఆర్టీజిఎస్ చెల్లింపు విధానం ద్వారా ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్ పేరిట చెల్లించాలి.
- ఔత్సాహిక బిడ్డర్లు వారి యొక్క చెల్లింపు యొక్క రుజువుతో పాటుగా కెవైసి డాక్యుమెంట్లు (ఫొటో ధ్రువీకరణ మరియు చిరునామా ధ్రువీకరణ) అనగా పాన్ కార్డు (తప్పకుండా జతచేయాలి), ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితరమైనవి వ్యక్తిగతంగా పైన పేర్కొన్న చిరునామా వద్ద పేర్కొనబడిన అధీకృత అధికారికి జత చేయాల్సి ఉంటుంది.ఆన్‌లైన్‌లో సమర్పించే బిడ్లు పరిగణించబడవు మరియు తిరస్కరించబడతాయి.
- బిడ్డర్ వారి యొక్క బిడ్‌ను సంబంధిత డాక్యుమెంట్లతో పాటుగా మరియు ఫైలింగ్ డాక్యుమెంట్లతో పాటుగా పైన పేర్కొన్న అధీకృత అధికారి యొక్క కార్యాలయంలో సంప్రదించి నేరుగా సమర్పించాల్సి ఉంటుంది.
- ఔత్సాహిక బిడ్డర్ల ద్వారా చెల్లించిన ఇఎండిపై ఎలాంటి వడ్డీ చెల్లించబడదని గ్రహించాలి.ఒక వేళ బిడ్డర్ ఇ-వేలంలో పాల్గొనలేకపోయినట్లయితే ఇఎండి జప్తు చేయబడుతుంది మరియు బిడ్ రూపంలో వేలం నిర్వహించబడును. ఏఒ. ఇఎండిని తొలి ప్రాధాన్యంలో ఉన్న ముగ్గురు బిడ్డర్ల యొక్క ఇఎండిని బిడ్లు తెరిచిన తేదీ నుంచి 3నెలల వరకు ఉంచబడుతుంది.
- ఇఎండితో పాటు సంబంధిత డాక్యుమెంట్లతో పాటుగా ఇఎండి స్వీకరణ అనంతరం,అన్ని సక్రమంగా ఉన్నట్లయితే, ఔత్సాహిక బిడ్డర్లకు ఇ-మెయిల్ ద్వారా "యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్" సక్రమమైన ఇ-మెయిల్‌కు (ఇ-వేలంలో పాల్గొనే ఔత్సాహిక బిడ్డర్లందరికీ ఇ-మెయిల్ ఐడీ తప్పనిసరిగా జతచేయాలి) పంపడం జరుగుతుంది. ఇ-వేలం నిర్వహణ యొక్క సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రయివేట్ లిమిటెడ్.
- వేలంలో సఫలీకృతులైన బిడ్డర్లు కచ్చితంగా 25శాతం (విక్రయ ధర నుంచి ఇఎండి డిపాజిట్ మొత్తం నుంచి తగ్గించుకొని) విక్రయ ధ్రువీకరణ జరిగిన తేదీ రోజునే చెల్లించాల్సి ఉంటుంది. మిగతా మొత్తాన్ని సేల్ ధ్రువీకరణ జరిగిన తేదీ నుంచి 15రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది లేదా ఏఒ. యొక్క సమ్మతి మేరకు ఒకవేళ కాలపరిమితి ఇచ్చినట్లయితే ఆలోపు తేదీలో తిరిగి చెల్లించాలి. ఒకవేళ నిర్దిష్ట గడువులోపు మిగతా మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే ఇఎండితో కలుపుకొని డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది.

బిడ్ డాక్యుమెంట్లకు సంబంధించి షరతులు మరియు నిబంధనలు:

ఎ) "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే విధంగా" మరియు "రీ కోర్స్ విధానం లేకుండా" స్థిరాస్తులను విక్రయించడం జరుగుతుంది.

బి) రిజర్వ్ ధర కంటే తక్కువ ధరకు స్థిరాస్తులు విక్రయం నిర్వహించబడదు.

సి) ప్రస్తుత తేదీ నాటికి ఉన్న బకాయిలపై (చట్టబద్ధమైన బకాయిలు) ఏఒ. ఎలాంటి బాధ్యత వహించరు మరియు ఇంకనూ బకాయి ఉన్నట్లయితే, అనగా ఆస్తి బదలాయింపులకు సంబంధించి సఫలీకృతులైన బిడ్డర్ల యొక్క బకాయిలు, సఫలీకృతులైన బిడ్డర్ల ద్వారా మాత్రమే తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి సమాచారం అందించే అంశంపై ఐడీబీఐ ఎలాంటి బాధ్యత వహించదని తెలియజేయనైనది. వేలంలో సఫలీకృతులైన బిడ్డర్లంతా అత్యవసరమైన వ్యయాలు అనగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, వ్యయాలు, పన్నుకు సంబంధించిన అప్పులు, ఒకవేళ ఉన్నట్లయితే స్థిరాస్తులకు సంబంధించిన ఇతరత్రా వ్యయాలను భరించాల్సి ఉంటుంది.

డి) బిడ్ పత్రాలలో పేర్కొన్న స్థిరాస్తులు ఆసనవి ఐడీబీఐ వారి పేరున రుణగ్రహీత చేత సృష్టించబడిన ఛార్జీలు / తాకట్టుల ఆధారంగా ఉన్నవి, వాటి వివరాలు బిడ్ పత్రాలలో ఇవ్వబడినవి. ఆసక్తి గల పార్టీలను కోరడమేమనగా అభ్యర్థనపై ఏఒ. వద్ద అందుబాటులో గల తనఖాపెట్టిన ఆస్తులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసుకోవాలి మరియు స్థిరాస్తుల వివరాలను సరి చూసుకోవాలి.

ఇ) ఎలాంటి రుణ భారాలు లేకుండా చార్జీలు లేకుండా స్థిరాస్తులు విక్రయించడం జరుగుతుంది.

ఎఫ్) ఇ-వేలానికి సంబంధించి [illegible] సి1 ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్ నెం.301, గుర్గావ్, హర్యానా. పిన్: 122015. టెలిఫోన్: +91 124 4302000, ఫ్యాక్స్ నెం.+91 124 4302000 (ప్రతినిధి : 214) లేదా వారి యొక్క ప్రతినిధి శ్రీ వినోద్ గారిని 9700333933, ఇ-మెయిల్: telangana@c1india.com మరియు వెబ్‌సైట్: http://www.bankeauctions.com వద్ద సంప్రదించండి.

జి) బిడ్డర్లు [illegible] వెబ్‌సైట్ www.idbibank.in [illegible] ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, చాపెల్ రోడ్డు, హైదరాబాద్, టెలిఫోన్ నెం.+91 40 67694111, ఇ-మెయిల్: sachin.harale@idbi.co.in [illegible]

హెచ్) [illegible] బాధ్యత వహించరని తెలియజేయనైనది, అదే విధంగా ఎలాంటి ప్రొక్యూరింగ్ మరియు అనుమతుల అంశంపై కూడా అథారిటీకి సంబంధించి బకాయిలకు బాధ్యత వహించరు. ఈప్రకటనలో ఎలాంటి తప్పులు, తొలగింపులు లేదా ఒమిషన్స్ ఉన్నట్లయితే కూడా ఐడీబీఐ మరియు ఏఒ. బాధ్యత వహించరు.

ఐ) ఎలాంటి కారణం/కారణాలను చూపకుండానే బిడ్లను అంగీకరించడం లేదా తిరస్కరించే అధికారం ఏఒకు ఉన్నది. ఒకవేళ అన్ని బిడ్లు తిరస్కరణకు గురైనట్లయితే, యాక్ట్‌లో సూచించబడిన ఇతర విక్రయ పద్ధతుల ద్వారా ఆస్తులను విక్రయించే అధికారం ఏఒకు ఉంటుందని గమనించగలరు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 4 నవంబర్, 2022 సం/- అధీకృత అధికారి, ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్

పాస్‌పోర్టు పడిపోయినది

నా యొక్క K3763460 నెంబరు గల పాస్‌పోర్టును ది.02-11-2022న రాజవరంలో జిరాక్సు తీయుంచుటకు వెళ్ళుచున్న సమయంలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రసుకు తెలియపర్చగలరు.

కుడిపూడి సంతోష్‌కుమార్ తండ్రి వెంకటరావు

రాజవరం, ఆత్రేయపురం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

సెల్ : 9391725554

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5, టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిస్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

తూర్పు గోదావరి జిల్లా : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచి, డోర్ నెం. 21-1-1, మొదటి అంతస్తు, తుమ్మలవ, దేవిచౌక్, కొర్లంపేట, రాజమండ్రి, తూ.గో. జిల్లా, ఏ.పి. పిన్: 533 101. **ఫోన్: 0883-2475827. తేది: 15-11-2022, ఉదయం 9:30 గంటలకు.**

అమలాపురం: 3509 3539 3578 3584 3589 3618 3619 3620 3634 3653 3664 3665 3667 3668 3677 3678 3682 3685 3687 3690 3700 3725 3732 3757 3758 3764. **గొల్లప్రోలు :** 1907 4843 5550 5734 5755 5757 5768 5769 5800 5807 5808 5843 5847 5881 5888 5935 6168 6187 6254 6303 6304 6316 6333 6441 6453 6510 6515 6537 6541 6659 6661. **కాకినాడ :** 3915 4165 4207 4296. **కత్తిపూడి :** 35 54 89 100 109 117 121 131 151 171 181 196. **మల్కిపురం :** 8277 8740 8864 9060 9117 9153 9158 9566 9584 9596 9597 9627 9630 9647 9653 9654 9676 9696 9719 9774 9821 9822 9828 9832 9836 9839 9873 9876 9877 9890 9895 9903 9935 9977 10002 10037 10044 10051 10060 10061 10063 10110 10121 10142 10156 10157 10173 10202 10224 10239. **రాజమండ్రి:** 6314 6333 7356 7527 7534 7552 7558 7562 7584. **తుని:** 9176 9880 9882 9885 9935 9937 9956 9983 9989 10110 10117 10129 10139 10185. **యానం:** 3803 3824 3878 3940 3961 4015 4198 4199 4200.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఏటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 14-11-2022వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 05-11-2022 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

విశాఖ డీఐజీ దేవీపట్నం స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దేవీపట్నం: విశాఖ రేంజ్ డీఐజీ ఎస్. హరికృష్ణ మండలంలోని ఇందుకూరు కొత్త కాలనీలో ఉన్న దేవీపట్నం పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ సందర్శన జరిగినట్టు పోలీస్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కోసం శాంతి భద్రతల గురించి స్టేషన్ ఎస్సై కేవీ నాగార్జునను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో పోలీస్ శాఖ కీలకంగా పనిచేస్తుందన్నారు. ప్రజలు కూడా పోలీసుల పై విశ్వాస ముంచి స్టేషన్ కు వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు సొంత భవనం గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ మండలంలోని పెద్ద భీంపల్లి గ్రామం వద్ద సుమారు రెండు ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సేకరించి తమకు అప్పగించారని త్వరలో నూతన భవన నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ ఎస్.నతీష్ కుమార్, రంపచోడవరం ఏఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, రంపచోడవరం సిఐ జి. సురేష్ బాబు, అడ్డతీగల ఎస్ఐ అప్పల రాజు, రాజవొమ్మంగి ఎస్ఐ టి. గోపి, దేవీపట్నం స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రబ్బరు రైతులకు అవగాహన

విశాలాంధ్ర - మారేడుమిల్లి: అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలంలో ఐటీడీఏ సూరజ్ ఘనోరే ఆదేశాల మేరకు రబ్బరు రైతుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రంపచోడవరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త క్రాంతి కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రబ్బర్ రైతులకు సబ్సిడీపై పరికరాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద రబ్బరు చెట్లు నుండి సుమారు 5 సీట్లకు సరిపడే పాలు ఉత్పత్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రబ్బర్ బోర్డు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూ. 15 వేలకు రోలర్ యంత్రాలను, స్మోక్ చాంబర్ యూనిట్లను పంపిణీ చేస్తున్నా మన్నారు. కొత్త రబ్బరు తోటలో పెంపకాలకు రైతుల నుండి స్థలాలను పరిశీలి స్తున్నట్లు ఆయన తెలిపారు. పీహెచ్ఓ చిట్టిబాబు మాట్లాడుతూ రబ్బర్ తోటలో అంతర్ పంటగా అల్లం, పసుపు, పైనాపిల్ ను పండించవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వేటుకూరు, పందిరి మామిడి కోట, చింతలపూడి రబ్బరు సొసైటీల నుండి సుమారు 60మంది గిరిజన రైతులు హాజరయ్యారు.

మన్యంలో ఎంపీడీవో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మన్యంలో ఎంపీడీవో వీర కిషోర్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలం డివి కోట సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, విధులకు హాజరుకాని సిబ్బందిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. నాడు నేడు పనులను ఫేజ్ 2 లో అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలని ఎక్కడ రాజీ పడబోనన్నారు. ఈ క్రమంలో గురమామిడి పాఠశాలను పరిశీలించి సచివాలయం నూతనంగా కట్టబోతున్న అసంపూర్తిగా మిగిలిన భవనాలను పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాది ఆరంబానికి తాడేపల్లి డివి కోట సచివాలయాలను పూర్తి చేయాలని ఆదేశించారు. తాడేపల్లి సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది రాకపోకలు రిజిస్టర్ రాసి వెళ్ళవలసిందిగా ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. తాడేపల్లి బాయ్స్ హాస్టల్ స్కూలు తనిఖీ చేసి టీచర్స్‌ను కలసి వారు చేసే విధి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తాం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : సాధారణ తనిఖీల్లో భాగంగా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌కి వచ్చిన విశాఖరేంజ్ డిఐజి ఎస్.రామకృష్ణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అల్లూరిజిల్లాలో చాలావరకు గంజాయిని నిర్మూలించామని, పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. పోలీసు ప్రేరణ కార్యక్రమం ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేస్తుందని మన్యంలో యువత సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయ వెంట ఎస్పీ సతీష్ కుమార్, ఏఎస్పీ మహేశ్వరరెడ్డి, సిఐ రవికుమార్, ఎస్ఐ టిజిఎస్ ప్రసాద్,ఇతరసిబ్బంది ఉన్నారు.

అన్నవరం చప్టా పనుల పరిశీలన

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని అన్న వరంవాగు, భారీ వర్షాలకు వరదలకు తట్టుకునేలా అన్నవరం వాగుపై చప్టా నిర్మాణం పనులు సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీపీ కారం లక్ష్మీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు సుమారు 50 గ్రామాల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో కొంతమేర ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. ప్రస్తుతం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని స్పష్టంచేశారు. వ్యవసాయ పనులకు వెళ్లే వాళ్ళు, అనేక పనులపై మండల కేంద్రానికి వచ్చే వారికి ఇబ్బందులు తొలగిపోయాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూ నెం సతనారాయణ, సోయం చిన్న బాబు, పంకు సత్తిబాబు,ఆసు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయండి

విశాలాంధ్ర - గోపాలపురం : అంతర్జాతీయ మార్కెట్లో వర్జీనియా పొగాకు ఉత్పత్తుల కొనుగోళ్లలో ఎదురవుతున్న ఒడిదుడుకుల వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని టొబాకో బోర్డు రీజినల్ మేనేజర్ జి ఎల్ కె ప్రసాద్ కోరారు. శుక్రవారం స్థానిక పొగాకు వేలం కేంద్రంలో దేవరపల్లి గోపాలపురం బోర్డు పరిధిలోని రైతులతో రీజినల్ మేనేజర్ ప్రసాద్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలు , ఉద్యానవన పంటలను ఏర్పాటు చేసుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఏ డి ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ వర్జినియా పొగాకునకు ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న వేరుశెనగ మినుములు వంటి వాటితో పాటు పామాయిల్ డొమెస్టిక్ పంటల సాగుకు సిద్ధపడాలన్నారు శాస్త్రవేత్త పని కుమార్ మాట్లాడుతూ పంట మార్పిడి విధానం ద్వారా భూసారాన్ని పెంచుకుని ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని సూచించారు. రైతులు తమ పంటలను ఈ క్రాప్ చేయించుకొని ప్రభుత్వం అందించే రాయితీ పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి డాక్టర్ రమేష్, ఎం పి పి ఉండవల్లి సత్యనారాయణ, ప్రకృతి వ్యవసాయ అధికారి ఓ. గోపాల కృష్ణ, ఏ యస్ ఓ హేమాస్మిత రైతులు పాల్గొన్నారు.

వేధింపుల వల్లే ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -నూజివీడు : అధికార పార్టీ నాయకుల వేధింపులకు ,పోలీస్ ల బెదిరింపులు కూడా తోడవడంతో బత్తులవారిగూడెం మాజీ సర్పంచ్ బుక్యా.శ్రీనివాసనాయక్ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు ఏరియా ఆస్పత్రిలో బాధితుడు శ్రీనివాస్ నాయక్ ను పరామర్శించిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో సర్పంచ్ గా పని చేసిన బుక్యా శ్రీనివాస్ నాయక్ తదనంతర పరిణామాలతో వైసీపీలో చేరాడని, అక్కడ ఇమడలేక తిరిగి తెలుగుదేశం పార్టీలోకి రావడంతోనే అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేక అతడిని మానసికంగా వేధింపులకు గురి చేశారన్నారు. అధికార ఒత్తిళ్లతో పొలంలో విద్యుత్ మోటారు కనెక్షన్ను తప్పించడం, వేధింపులకు గురిచేయడంతో వీటిపై నూజివీడు రూరల్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు కూడా చేశాడన్నారు. అక్కడ పోలీసులు పట్టించుకోక పోవడం తో పాటు బాధితుడిపైనే కేసు నమోదు చేసేలా బెదిరింపులకు దిగడంతో వేధింపులు తట్టుకోలేక పోలీస్ స్టేషన్లోనే పురుగుమందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేశాడన్నారు. ఇప్పటికైనా బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ ,ఊట కూరి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : టీడీపీ జంగారెడ్డిగూడెం మండల కార్యాలయం శనివారం టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షులు సాయల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

అగంతకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కుక్కునూరు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద, ఆయన కాన్వాయ్ వెంట రెక్కీ నిర్వహించిన వైసీపీ అగంతకుల పై చర్యలు తీసుకోవాలని జనసేన కుక్కునూరు మండల కమిటీ పేర్కొంది. శుక్రవారం కుక్కునూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జోలికొస్తే రాష్ట్రంలో లక్షలాది జనసైనికులు తిరగబడతారని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేకే జగన్మోహన్‌రెడ్డి ఇటువంటి దాడులు చేయాలనికుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు వెంకన్నబాబు, గోపాల కృష్ణ , ప్రచార కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, నాగరాజు, సీత, ధనస్వామి, సురేష్, జగదీష్, రాము, నాగేశ్వరరావు, భారత్, బాబు, హరివిష్ణు, శ్రీను, మనోహర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం గెలిచింది

విశాలాంధ్ర - కుక్కునూరు : టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన ఇరువురు కుమారులపై అక్రమ కేసు బనాయించి , రిమాండ్ కు పంపించిన సంఘటనలో న్యాయస్థానం రిమాండ్ తిరస్కరించటంతో న్యాయం గెలిచిందని కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ పేర్కొంది.శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులకు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఫోర్జరీ సంతకాలు చేశారని, అర్ధరాత్రి అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని , సిఐడి పోలీసులు మితిమీరి వ్యవహరిస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడించిన విధంగా ఆడుతున్నారని , నిబంధనలు పాటించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు,ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, టిడిపి కోఆర్డినేటర్ కుక్కునూరు మురళీమోహన్, మధుర వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షుడు బాలాజీ, బొల్లు కృష్ణ, ముప్పాళ్ళ సత్యనారాయణ, కోటగిరి సత్యనారాయణ, పులి శ్రీనివాస్ ,ముప్పాల శివయ్య, విలాసాగరం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐపిసద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థులు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం (ఎస్ఐపి) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాలకు చేరుకోవాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. "దీక్షారంభ్" కార్యక్రమంలో భాగంగా డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం కళాశాలలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాంను ప్రిన్సిపాల్ ప్రారంభించి మాట్లాడుతూ ఎస్ఐపి కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిపుణులయిన వారితో శిక్షణ అందిస్తామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలవరం పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి

విశాలాంధ్ర - బుట్టాయగూడెం : పోలవరం పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు బుట్టాయగూడెం మండల తహసీల్దార్ ఎస్ ఎస్ శాంతి తెలిపారు. శుక్రవారం మండలంలోని ముప్పినవారిగూడెం సమీపంలో నిర్మించిన (చిగురుమామిడి, చిగురుమామిడి కాలనీ, శ్రీరాంపురం) పోలవరం పునరావాస కేంద్రంను ఆమె సందర్శించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ పునరావాస కాలనీలో కొలువైయున్న పలు సమస్యలను నిర్వాసితులతో కలిసి తహసీల్దార్ కు వివరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మూడు గ్రామాలకు ఒక్కటే మంచినీటి ట్యాంక్ ఉందని,గ్రామాల వారీగా మంచినీటి ట్యాంక్ నిర్మించాలన్నారు. కాలనీలో అంగన్వాడీ కేంద్రం,పాఠశాల భవనాలు, దేవాలయాలు, కమ్యూనిటీ హాల్, దుకాణాలు, ప్రభుత్వ భావనాలు వంటివి గ్రామాల వారీగా ఇంకా నిర్మాణం చేపట్టలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు విపరీతంగా పెరిగి పలు వ్యాధుల బారిన పడుతున్నారని, పునరావాస కేంద్రంలో శానిటేషన్, బ్లీచింగ్ చల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొటనాగవరం వి ఆర్ ఒ పి నాగేశ్వరరావు నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- జాయింట్ కలెక్టర్ పి అరుణ్ బాబు

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ బుట్టాయిగూడెంలో సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ముంజులూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యార్థుల విద్య ప్రగతిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం వండుతున్న కిచెన్లో పరిశుభ్రతను, అందిస్తున్న భోజన పదార్థాలు నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న కోడిగుడ్లను వారం చివరలో మిగిలిన గుడ్లతో ఎగ్ బర్జి చేసి విద్యార్థులకు పెట్టాలన్నారు. అనంతరం పులిరామన్నగూడెం లోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గిరిజనులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. సరైన రహదారి సౌకర్యం లేని కొండ ప్రాంతాలలోని గిరిజనులకు బైక్ అంబులెన్సు ద్వారా అందుతున్న సేవలను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం బుట్టాయిగూడెం లో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలనీ అధికారులను జెసి ఆదేశించారు.జేసీ వెంట తహసీల్దార్, ఎంపిడిఓ, వైద్య శాఖ సిబ్బంది, ప్రభృతులు ఉన్నారు.

మాజీ సైనికుల సంక్షేమానికి ప్రతిపాదనలు

విశాలాంధ్ర - భీమవరం : మాజీ సైనికుల సంక్షేమం కొరకు తన పరిధిలో ఉన్న అంశాలతో పాటు ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించనున్నట్టు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు.శుక్రవారం భీమవరం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా సైనిక్ బోర్డ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో వాచ్‌మెన్ పోస్టుల భర్తీకి మాజీ సైనికులకు అవకాశం కల్పించాలన్నారు. ఔట్సోర్సింగ్ పోస్ట్ లలో ప్రైవేట్ ఏజెన్సీలు భర్తీ చేసేటప్పుడు 5శాతం మాజీ సైనికులకు రిజర్వేషన్ విధిగా అమలు చేయాలని ఆమె ప్రభుత్వాధికారులను ఆదేశించారు. సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ పెట్టుకోవడానికి ఎవరైనా ముందుకు వస్తే వారికి శిక్షణ ఇచ్చి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.తాడేపల్లిగూడెంలో ఎవరైనా భూమి దానం చేసినట్లయితే కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ మేజర్ జనరల్ బొల్లిన వెంకట్రావు, పి వీ ఎస్ ఎం, వి ఎస్ ఎం, డిఆర్ఓ దాసి రాజు, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సాయి ప్రసాదరావు, నాన్ అఫిషల్ మెంబర్స్ కలిదిండి గోపాల రాజు, విజయ భాస్కర్ రెడ్డి, బల్లం వెంకట నాగరాజు, ఊడిమూడి రాజు, గోపిశెట్టి భరతుడు, విజయ భాస్కర రావు, అంబటి క్రిష్ణ, రాగినేడి వెంకటసుబ్బారావు, కావులూరి పరిమళ, వెంకటలక్ష్మి గంట్ల తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - భీమవరం : ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సమవర్ధవంతంగా అమలు చేయడానికి వైద్య వైద్య శాఖ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ పథకాలపై వైద్య శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్యాధికారి, మిగిలిన బృందం గ్రామీణ ప్రాంతాల్లో నెలలో రెండుసార్లు సందర్శిస్తారని తెలిపారు. అక్కడ చేసే చికిత్సలతో పాటు ఆరోగ్యశ్రీ సేవలు పైన సమన్వయం చేస్తారని తెలిపారు. జిల్లాస్థాయిలో ఆరోగ్యశ్రీ కమిటీ మీటింగ్ లు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్‌లపై ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అక్టోబర్ 31న లాంచనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఉత్సాహంగా ఆటల పోటీలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్ మోరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలు ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, శారీరక ధృఢత్వానికి సహాయ పడటమే కాకుండా విద్యార్థులలో పోటీ తత్వాన్ని, స్నేహపూరిత వాతావరణాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మొదటి రోజు చదరంగం పోటీలను ప్రారంభించారు. ఈ చదరంగం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాచాటారు. బాలుర నుండి 44 మంది,బాలికల నుండి 26 మంది పాల్గొన్నారు. రసవత్తరంగా జరిగిన ఈ పోటీలలో బాలుర విభాగంలో విన్నర్ గా ఆర్ఎంఎస్ వి కళ్యాణ్, రన్నర్‌గా సిహెచ్ గణేష్, గెలుపొందగా బాలికల విభాగంలో విన్నర్‌గా కె మేఘన, రన్నర్‌గా పి కావ్యశ్రీ, విజేతలకు ప్రిన్సిపాల్ చేతులమీదుగా ప్రశంసా పత్రం మెడల్, ట్రోఫీలను అందజేశారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వివిధ విభాగాలలో మూడు నెలలపాటు ఈ పోటీలు నిర్వహిస్తామని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ రవి, ఎన్ శంకర్ రావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ పిఎస్‌వివిఎస్ రవి కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ట్ఎన్‌వివిఎస్ రామచంద్రన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బందికి జీతాలు ఇప్పించండి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రబీ సీజన్‌లో ఏలేశ్వరం మండలం లింగంపర్తి సొసైటీ పరిధిలో పేరవరం, భద్రవరం, సిరిపురం, లింగంపర్తి గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది 2022 మే, జూన్ నెలల్లో సుమారు 25 మంది సిబ్బంది పని చేయగా వారికి కనీస వేతనం ఇప్పటివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా ఆర్‌బికె కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సిబ్బంది మాట్లాడుతూ రబీ సీజన్‌లో సుమారు 1లక్ష 14వేల క్వింటాలు ధాన్యం సేకరణ జరిగిందని కానీ ఇప్పటివరకు పని చేసిన సిబ్బందికి మాత్రం జీతాలు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సిబ్బందికి రావాలిసిన జీతాలు ఇప్పించాలాని ఆవేదన వ్యక్తం చేశారు.

నాడు-నేడుతో విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్య

విశాలాంధ్ర - ఆలమూరు : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన, సౌకర్యంతో కూడిన విద్యను అందించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాడు నేడు కార్యక్రమంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణాలు దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తుందని ఆలమూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అన్నారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు రూ.65 లక్షలతో నిర్మిస్తున్న ఐదు గదుల నిర్మాణపనులను శుక్రవారం జేఈ రాంజీతో కలిసి పరిశీలించారు. నాణ్యతలో లోపాలులేకుండా నిర్మాణపు పనులు జరుగుతున్నా యని, ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులను పరిశీలిస్తున్నామని జేఈ రాంజీ తెలిపారు. వీరి వెంట నాయకులు దొండపాటి చంటి, మోటూరి సురేష్ పలువురు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వాముల కలశాల పూజ

విశాలాంధ్ర-చాగల్లు : మండల కేంద్రం చాగల్లు పాటమ్మ పేటలో అయ్యప్ప స్వామి మాలదారులు 108 కలశములతో గ్రామంలో శుక్రవారం వైభవంగా ఊరేగింపు జరిగింది. 18 వ సారి అయ్యప్ప స్వామి మాల వేసుకున్న జుత్తుక వీర కృష్ణ కలశ పూజ మడిపూజ తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా అయ్యప్ప స్వాములకు బిక్ష, భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి భాజా భజంత్రీలతో అయ్యప్ప స్వాములు కలశాలను ఊరేగించి కలశాలలతో గోదావరి జలాలను తీసుకువచ్చారు. అనంతరం గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు జరిగాయి. వేద పండితులు లింగాల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. గురు స్వామి ఆలపించిన అయ్యప్ప స్వామి వారి భక్తి గీతాలు భక్తులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

తులాభారం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి లో బాలదుర్గమాలయంలో పటికి బెల్లం తులాభారం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవరపల్లి కి చెందిన కొత్త ఇంటి వరప్రసాద్ వసంత రమ్య కుమారుడు లక్ష్మి సత్య శ్రీ భువిక్ కార్తికేయకు పటిక బెల్లం తో తులాభారం నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కామిశెట్టి దుర్గారావు గారపాటి అప్పారావు పైడికొండల వెంకటేశ్వరరావు పైడికొండ శివయ్య కరుటూరి సత్యవాణి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-గోపాలపురం: రాష్ట్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గుడ్డిగూడెం సర్పంచ్ మడిచర్ల ప్రసాద్ అన్నారు. శుక్రవారం గుడ్డిగూడెం సచివాలయం వద్ద గల సబ్ సెంటర్ వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని సర్పంచ్ మడి చర్ల ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు దూరంగా ఉండే గ్రామాలలో ప్రజలు అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు వైద్యులు, సిబ్బంది ప్రజలకు చేరువలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, రక్త పరీక్షలు ,బీపీ , షుగర్లుగల వారికి మందులు అందించడం ఆనందదాయకమని అన్నారు. వైద్యులు ఎ. దేవిడ్ రాజు, హుకుంపేట పిహెచ్సి వైద్యులు బీవివి దుర్గ భవాని ,సిబ్బంది సచివాలయం వద్ద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ,పిల్లలు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. వి. గంగాభవాని, డేవిడ్ రాజు, వైసిపి నాయకలు తోట నాగేశ్వరరావు, హెచ్ యస్ త్రిమూర్తులు, నాగబాబు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తరులు పాల్గొన్నారు.

యల్ఐసి ఎఎవో ప్రసాద్‌కు సన్మానం

విశాలాంధ్ర - అంబాజీపేట : స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ ఆఫీస్ నందు మూడున్నర సంవత్సరాలు ఎఎవోగా పనిచేసి నేడు ట్రాన్స్ఫర్ పై తమ సొంత డివిజనల్ ఆఫీస్ వైజాగ్‌కి వెళుతున్న యుఎయస్‌యస్‌వి ప్రసాద్‌ని, అమలాపురం ఎల్ఐసి అసోసియేషన్ తరపున శుక్రవారం అంబాజీపేట శాటిలైట్ బ్రాంచ్ ఆఫీస్‌లో ఘనంగా సన్మానించారు. అమలాపురం బ్రాంచ్ అసోసియేషన్ కోశాధికారి కొల్లు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, ప్రసాద్ ఎల్ఐసి ఏజెంట్లకు మరియు ఎల్ఐసి కస్టమర్లకు అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ సి సీనియర్ ఏజెంట్లు అధికారపు వివి సత్యనారాయణ, మట్టపర్తి ఏసుదాసు, కడలి శ్రీనివాస్, రొక్కాల శ్రీనివాస్, పిచ్చిక వీర్రాజు, కొల్లా పద్మాజీ రావు, యడ్ల ఆదినారాయణ, కుసుమ వెంకటేశ్వరరావు, నెల్లి ప్రసాదరావు, కొత్త రమేష్, శ్రీలక్ష్మి, మాణిక్యం, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై దాడి అప్రజాస్వామికం

విశాలాంధ్ర - రాజోలు : మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడుని ఆయన కుమారున్ని సిఐడి పోలీసులు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గోడ దూకి అరెస్ట్ చేయడాన్ని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం రాజోలు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట రమణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారిపై ఈడీ, ఐటి, సిబిఐ సంస్థలను ఉపయోగించి కక్షసాధింపులకు పాల్పడుతుంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి ప్రతిపక్షాలపై దాడి చేయడం అప్రజాస్వామికమని, ప్రతిపక్ష పార్టీలను, నాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం నిత్యకృత్యంగా మారింది. అమరావతి నుండి సిఐడి పోలీసులు వెళ్ళి అర్ధరాత్రి తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేయడమంటే ఇది పూర్తిగా రాజకీయ కక్షతో జరిగిన చర్యగా ఉందన్నారు.

ధాన్యం కొనుగోలులో పాత విధానం అమలు చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యం విధానంలో పాత విధానం అమలు చేయాలని శివకోడు గ్రామ రైతులు కోరారు. శుక్రవారం రాజోలు మండలంలోని శివకోడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన రైతుల గ్రామసభలో పలువురు రైతులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు విధానంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వెంటనే ఆ విధానం రద్దు చేయాలని, రైతు భరోసా కేంద్రంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి తేవాలని, మార్చి 31 నాటికి కాలువల నీరు నిలుపుదల చేయాలని, అలాగే పంట కాలువలు, మురుగు కాలువలు పూడికతీత పనులు చేపట్టాలని లేని పక్షంలో పంట విరామం ప్రకటిస్తామని హెచ్చరిస్తూ వ్యవసాయ అధికారి రామకృష్ణకి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు కడలి నాగేశ్వరరావు, మెరుగుమువ్వల ప్రసాద్ పలువురు రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో రాజవరం మరియు నార్కెడ్ మిల్లి గ్రామాలలోనీ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ర్యాలి గ్రామంలో 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజార్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం నార్కెడ్‌మిల్లి గ్రామంలో 53 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా జల జీవన్ మిషన్ ద్వారా నిర్మించబోయే ఇంటి ఇంటికీ కుళాయి కనెక్షన్ కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం నార్కెడ్ మిల్లి గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్ళి స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, అర్హత ఉండీ సాంకేతిక సమస్యల కారణంగా లబ్ధి ఆగిపోయిన వారికి తదుపరి వాయిదాలో వారికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పీటీసీ బోనం సాయిబాబా, ఎంపీడీఓ నాతి బుజ్జి, సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, నాయకులు, ప్రజలు, అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిఎస్‌పి నేతల పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం : ఆధిపత్య కుల యువకుల చేతిలో చావు వరకువెళ్లి వైద్యం పొందుతున్న అల్లవరం మండలం, వీరన్నమేరక గ్రామానికి చెందిన ఉప్పె రమేష్ ను బీఎస్పీ నాయకులు పరామర్శించారు. అమలాపురం అసెంబ్లీ బహుజన సమాజ్ పార్టీ నాయకులు. ఉద్దేశపూర్వకంగా చంపాలని అనుకుని ఇష్టం వచ్చిన రీతిలో తన్నుకుంటూ మోటార్ సైకిళ్లపై ఈడ్చుకుంటూ తలకు, మోకాళ్ళకు, కాళ్లకు గాయాలు అయినప్పటికీ రక్తం కారుతున్న కనికరించకుండా పక్కనే ఉన్న కాలువలోకి పడదోసారు. దోషులపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేస్ మరియు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. అమలాపురం శ్రీనిధి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు ఉప్పె రమేష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కోలా త్రిమూర్తులు, కన్వీనర్లు బుడితి దయ మహేష్, పెండెం శ్రీను, జెఎస్‌డి రాజు, వాకిపల్లి భీమారావు, సాకా గోవిందు, బడుగు భీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ షాపు దగ్ధం

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేలంగి గ్రామంలో కొప్పిశెట్టి వారి పేటలో ఒక టైలరింగ్ షాపు దగ్ధమై ఆస్తి నష్టం జరిగింది. టైలరింగ్ వృత్తినే జీవనాధారంగా చేసుకునే బ్రతుకుతున్న ఆ కుటుంబం రోడ్డున పడింది. షాపులో ఉన్న కుట్టు మిషన్లు, బట్టలు ఎంబ్రాయిడరీ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. కొప్పుశెట్టిలోవరాజు కుటుంబం సర్వం కోల్పోవడంతో విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి వేలంగి గ్రామం విచ్చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఓదార్పు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుళ్ళపల్లి శ్రీనివాసరావు, బొంగా సింహాద్రి తదితర నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే అంటువ్యాధులు దూరం

విశాలాంధ్ర - కరప : పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే భవిష్యత్తులో డెంగు, మలేరియా వంటి రోగాలు దరి చేరవని మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కరప గ్రామంలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది పంచాయతీ వర్కర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో మురుగునీరు నిలవ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించినట్లయితే దోమలు పెరగకుండా వివిధ రోగాల నుండి దూరం కావచ్చు అని తెలిపారు. గ్రామంలో పలు వీధులు తిరిగి టైర్లు కొబ్బరి బొండాలు, నీటి కుంటలు దోమలకు ఆవాసాలుగా ఉంటాయని వాటిని నిలువరించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు హెచ్ వీలు తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

నెట్ బాల్ పోటీల్లో రావులపాలెం విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర - రావులపాలెం : విజయవాడలో ఇటీవల జరిగిన 8వ ఇంటర్ డిస్ట్రిక్ట్ నెట్ బాల్ చాంపియన్ షిప్‌లో ద్వితీయ స్థానం సాధించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహిళల జట్టులో రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. జిల్లా మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించిన కళాశాల విద్యార్థినులు చిర్రా చాందినీ, రాపూరి తరుణ సింధు, దాసరి ధనసాయి దీపిక, మోటూరి మానస, బడుగు చందనలను శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ పి గోపాలకృష్ణ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణ, నారాయణరావు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థులు వారికి అభినందనలు తెలిపారు.

6న కాకినాడలో మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : 10వ తరగతి నుంచి బీటెక్ వరకు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 6వ తేదీన కాకినాడలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ద్వారంపూడి చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ వీరభద్రారెడ్డి చెప్పారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుం దన్నారు. ద్వారంపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వికాస సహకారంతో జరిగే జాబ్‌మేళాలో 60కు పైగా పేరొందిన ప్రముఖ సంస్థలు హాజరవుతాయన్నారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లమా, బీటెక్ విద్యార్హత కలిగిన వారంతా మెగా జాబ్‌మేళాకు హాజరుకావచ్చునన్నారు.

పాలీక్యాబ్ గ్రీన్‌వైర్ పై ప్రచారం

విశాలాంధ్ర-రాజమండ్రి : సుప్రసిద్ధ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ, పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ (పీఐఎల్) ఇప్పుడు దేశంలో కేబుల్స్ వైర్స్ ల్యాండ్‌స్కేప్‌ను సమూలంగా మార్చడానికి సిద్ధం కావడంతో పాటుగా తమ తాజా టెలివిజన్ కమర్షియల్ ను విడుదల చేసింది. దీనిద్వారా ప్రతి ఒక్కరి భద్రత సంక్షేమం కోసం తమ పాలీక్యాబ్ గ్రీన్ వైర్ వినియోగాన్ని ప్రచారం చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఎక్స్‌ట్రా సేఫ్ వైర్ అంటే ఎక్స్‌ట్రా సేఫ్ డ్రీమ్స్ 'అంటూ చేబుతోన్న పాలీక్యాబ్ ప్రచారం వినూత్నంగా ఉండటంతో పాటుగా నేటి తరపు వినియోగదారులకు వైర్లు కేబుల్స్ యొక్క విలువ ప్రతిపాదనలను గురించి తెలుపుతుందన్నారు. దానితో పాటుగా ఈ ఉత్పత్తుల ప్రయోజనాలనూ వివరిస్తుందని, ఈ ప్రచారం ద్వారా వైర్ల నాణ్యత పట్ల ప్రజలు మరింత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగాచెబుతూనే అత్యంత శక్తివంతమైన మానవ కథలను ప్రదర్శిస్తోందన్నారు. ఈ కథల ద్వారా కేవలం ఎక్స్‌ట్రా సేఫ్ పాలీక్యాబ్ గ్రీన్ వైర్‌లను ఊహాతీత లోడ్‌ను సైతం తట్టుకునేలా తీర్చిదిద్దామని చెప్పారు.

లోవకు కార్తీక శోభ : భక్తులతో రద్దీ

విశాలాంధ్ర - తుని : కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ తల్లి లోవలో శుక్రవారం కార్తీక శోభతో శోభాయమానంగా భక్తులతో కిటకిటలాడింది. కార్తీకమాసం, ఏకాదశి శుక్రవారం కావడంతో అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి పెనుమత్స విశ్వనాధరాజు ఆలయ పరిసరాలు పర్యవేక్షించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో తుని వైస్ ఎంపిపి చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు పలువురు వ్యాపారులు ఉన్నారు. సత్య నాగేశ్వరరావుకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అన్నవరం సత్య దేవుని దర్శించుకున్న భక్తులు సైతం అమ్మవారి దర్శనానికి ఉత్సాహంతో లోవకు చేరుకున్నారు.

భారీ వన సమారాధన

విశాలాంధ్ర - కిర్లంపూడి : మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లేదారిలో వేంచేసియున్న శ్రీ వన దుర్గాదేవి ఆలయ వద్ద కార్తీక మాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఆలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత, వన దుర్గాదేవి ఆలయ అభివృద్ధి ప్రదాత సేనాపతి కన్నబాబు, సరిసే శ్రీనివాసరావు, గూనూరి సందీప్, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన జగపతినగరం గ్రామ ఉపసర్పంచ్ గౌతు జగన్నాధ రావు, సోదరులు, ఎంపీటీసీ కాళ్ళ దొంగబాబు, ఆయా గ్రామాల నాయకులు తూము కుమార్, చదరం చంటిబాబు, కుర్ల చినబాబు, గుడాల రాంబాబు, ఆళ్ల శ్రీమన్నారాయణ, సోదరులు, యల్లపు చినబాబు, ఆర్థిక సౌజన్యంతో దాతలు దగ్గర ఉండి ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సేనాపతి కన్నబాబు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.